# తెలుగు సినీ రంగ అగ్ర నటుడు చిత్తూరు నాగయ్య

చిత్తూరు నాగయ్య (1896 %-% 1973) తెలుగు సినీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయిన మహా నటుడు. భక్తి ప్రధాన పాత్రలు, చారిత్రక, సామాజిక పాత్రల్లో ఆయన అపూర్వమైన ప్రతిభను కనబరిచారు. నటుడిగా, గాయకుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా ఆయన తెలుగు నాట అగ్రశ్రేణి కళాకారుడిగా గుర్తింపు పొందారు.చిత్తూరు నాగయ్య 1896 మార్చి 28న ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరు జిల్లా, రేపల్లె గ్రామంలో జన్మించారు. ఆయన అసలు పేరు ఉప్పలదడియం నాగయ్య శర్మ. చిన్ననాట నుండే నాటకాలపై ఆసక్తి పెంచుకున్న నాగయ్య, విద్యాభ్యాసం పూర్తయ్యాక ప్రభుత్వ ఉద్యోగం చేపట్టారు.అయితే, ఆయన హృదయం కళలపైనే ఆసక్తిగా ఉండడంతో, ఉద్యోగాన్ని వదిలేసి నాటక రంగంలో ప్రవేశించారు. సంగీతంపై గాఢమైన ప్రేమ ఉ ండటంతో కర్ణాటక సంగీతం లో శిక్షణ తీసుకున్నారు.నాగయ్య తన నటనా ప్రస్థానాన్ని నాటకాల ద్వారా ప్రారంభించారు. సత్య హరిశ్చంద్ర, శ్రీకృష్ణ తులాభారం, బిల్లా – రంగనాథం వంటి నాటకాలలో ఆయన అద్భుతంగా నటించి, ప్రేక్షకుల అభిమానం పొందారు.ఆయన భావ ప్రదర్శన, సంభాషణా నైపుణ్యం, సంగీత ప్రతిభ నటనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నాటక రంగంలో అందరినీ ఆకట్టుకున్న నాగయ్య, సినిమాల వైపు మళ్ళారు.1937లో “గృహలక్ష్మి” చిత్రంతో నాగయ్య సినీ రంగంలో అడుగు పెట్టారు. ఈ సినిమా ఆయనకు మంచి గుర్తింపును తెచ్చి పెట్టింది. ఆయన ప్రధానంగా పౌరాణిక, భక్తి ప్రధాన, చారిత్రక చిత్రాల్లో గొప్ప పాత్రలు పోషించి, తెలుగు సినిమా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడే స్థాయికి ఎదిగారు.నాగయ్య నటించిన కొన్ని అత్యంత ప్రఖ్యాత చిత్రాలలో...భక్త పోతన (1942)లో పోతనగా ఆయన నటన అపురూపం, త్యాగయ్య (1946)లో త్యాగరాజ స్వామిగా ఆయన జీవించేసినంత గొప్ప నటన, శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం (1939)లో శ్రీవేంకటేశ్వరునిగా విశిష్టమైన నటన మరపు రానివి. అలాగే భక్త రామదాసు (1943)లో భక్త రామదాసుగా నటించి ప్రేక్షకుల గుండెల్లో నిలిచి పోయారు. యోగి వేమన (1947)లో యోగి వేమన పాత్రలో అద్భుతమైన అభినయం చూపారు. స్వర్గసీమ (1945)లో సామాజిక చిత్రంలో కూడా తన ప్రతిభను ప్రదర్శించారు. మల్లీశ్వరి (1951)లో ముఖ్యపాత్ర పోషించి ప్రేక్షకులను మెప్పించారు. దేవదాసు (1953)లో కీలకపాత్ర పోషించి ప్రేక్షకులను అలరించారు.”త్యాగయ్య” చిత్రం జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందింది. ఇది భారతీయ సినీ చరిత్రలో తొలి జీవిత చరిత్ర (బయోపిక్) సినిమా గా చరిత్ర సృష్టించింది.నాగయ్య గొప్ప గాయకుడు కూడా. ఆయన తన సినిమాల్లో చాలా పాటలు స్వయంగా పాడేవారు. ముఖ్యంగా భక్తి గీతాలు, కీర్తనలు ఆయన గొంతులో అద్భుతంగా ప్రతి ధ్వనించేవి.నాగయ్య నటుడిగా మాత్రమే కాకుండా, దర్శకుడిగా, నిర్మాతగా కూడా గుర్తింపు పొందారు. ఆయన స్వీయ దర్శక త్వంలో “త్యాగయ్య” సినిమాను నిర్మించి, జాతీయ అవార్డు గెలుచు కున్నారు. ఈ చిత్రం భారతీయ సినీ చరిత్రలో సంగీత కారుల జీవితాలను ఆధారంగా తీసుకుని నిర్మించిన తొలి చిత్రం.సినిమారంగంలో గొప్ప స్థాయికి ఎదిగిన నాగయ్య, జీవితాంతం కళా రంగానికి అంకిత మయ్యారు. అయితే, జీవితాంతం సినిమా రంగానికే అంకితమై ఉన్నా, చివరి దశలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. అనారోగ్యంతో బాధ పడుతూ 1973 డిసెంబర్ 30న, చెన్నైలో మరణించారు.



తెలుగు సినిమాకు భక్తి రస ప్రధాన పాత్రలలో మూడో కన్నుగా నిలిచారు. తెలుగు సినిమాను జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ప్రముఖ నటుల్లో ఒకరు. సినిమా ద్వారా సంగీతాన్ని ప్రజలకు చేరువ చేశారు. నేటికీ ఆయన నటన, గానం మనసులో నిలిచేలా ఉంటుంది.చిత్తూరు నాగయ్య తెలుగులో తొలి మహా నటుల్లో ఒకరు. భక్తి ప్రధానమైన పాత్రలతో ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఆయన, సినీ రంగంలో తనదైన సుస్థిరమైన స్థానం సంపాదించారు. నటన, సంగీతం, దర్శకత్వం, నిర్మాణం ఇలా అనేక రంగాల్లో తనదైన ముద్ర వేసిన ఆయన తెలుగు సినిమా చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతారు.

## తెలుగు సినీ రంగ అగ్ర నటుడు చిత్తూరు నాగయ్య

చిత్తూరు నాగయ్య (1896 1973) తెలుగు సినీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయిన మహా నటుడు. భక్తి ప్రధాన పాత్రలు, చారిత్రక, సామాజిక పాత్రల్లో ఆయన అపూర్వమైన ప్రతిభను కనబరిచారు. నటుడిగా, గాయకుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా ఆయన తెలుగు నాట అగ్రశ్రేణి కళాకారుడిగా గుర్తింపు పొందారు.చిత్తూరు నాగయ్య 1896 మార్చి 28న ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరు జిల్లా, రేపల్లె గ్రామంలో జన్మించారు. ఆయన అసలు పేరు ఉప్పలదడియం నాగయ్య శర్మ. చిన్ననాట నుండే నాటకాలపై ఆసక్తి పెంచుకున్న నాగయ్య, విద్యాభ్యాసం పూర్తయ్యాక ప్రభుత్వ ఉద్యోగం చేపట్టారు.

అయితే, ఆయన హృదయం కళలపైనే ఆసక్తిగా ఉండడంతో, ఉద్యోగాన్ని వదిలేసి నాటక రంగంలో ప్రవేశించారు. సంగీతంపై గాఢమైన ప్రేమ ఉండటంతో కర్ణాటక సంగీతం లో శిక్షణ తీసుకున్నారు.నాగయ్య తన నటనా ప్రస్థానాన్ని నాటకాల ద్వారా ప్రారంభించారు. సత్య హరిశ్చంద్ర, శ్రీకృష్ణ తులాభారం, బిల్లా – రంగనాథం వంటి నాటకాలలో ఆయన అద్భుతంగా నటించి, ప్రేక్షకుల అభిమానం పొందారు.ఆయన భావ ప్రదర్శన, సంభాషణా నైపుణ్యం, సంగీత ప్రతిభ నటనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నాటక రంగంలో అందరినీ ఆకట్టుకున్న నాగయ్య, సినిమాల వైపు మళ్ళారు.1937లో “గృహలక్ష్మి” చిత్రంతో నాగయ్య సినీ రంగంలో అడుగు పెట్టారు. ఈ సినిమా ఆయనకు మంచి గుర్తింపును తెచ్చి పెట్టింది. ఆయన ప్రధానంగా పౌరాణిక, భక్తి ప్రధాన, చారిత్రక చిత్రాల్లో గొప్ప పాత్రలు పోషించి, తెలుగు సినిమా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడే స్థాయికి ఎదిగారు.నాగయ్య నటించిన కొన్ని అత్యంత ప్రఖ్యాత చిత్రాలలో...భక్త పోతన (1942)లో పోతనగా ఆయన నటన అపురూపం, త్యాగయ్య (1946)లో త్యాగరాజ స్వామిగా ఆయన జీవించేసినంత గొప్ప నటన, శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం (1939)లో శ్రీవేంకటేశ్వరునిగా విశిష్టమైన నటన మరపు రానివి. అలాగే భక్త రామదాసు (1943)లో భక్త రామదాసుగా నటించి ప్రేక్షకుల గుండెల్లో నిలిచి పోయారు. యోగి వేమన (1947)లో యోగి వేమన పాత్రలో అద్భుతమైన అభినయం చూపారు. స్వర్గసీమ (1945)లో సామాజిక చిత్రంలో కూడా తన ప్రతిభను ప్రదర్శించారు. మల్లీశ్వరి (1951)లో ముఖ్యపాత్ర పోషించి ప్రేక్షకులను మెప్పించారు. దేవదాసు (1953)లో కీలకపాత్ర పోషించి ప్రేక్షకులను అలరించారు.”త్యాగయ్య” చిత్రం జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందింది. ఇది భారతీయ సినీ చరిత్రలో తొలి జీవిత చరిత్ర (బయోపిక్) సినిమా గా చరిత్ర సృష్టించింది.

నాగయ్య గొప్ప గాయకుడు కూడా. ఆయన తన సినిమాల్లో చాలా పాటలు స్వయంగా పాడేవారు. ముఖ్యంగా భక్తి గీతాలు, కీర్తనలు ఆయన గొంతులో అద్భుతంగా ప్రతి ధ్వనించేవి.నాగయ్య నటుడిగా మాత్రమే కాకుండా, దర్శకుడిగా, నిర్మాతగా కూడా గుర్తింపు పొందారు. ఆయన స్వీయ దర్శక త్వంలో “త్యాగయ్య” సినిమాను నిర్మించి, జాతీయ అవార్డు గెలుచు కున్నారు. ఈ చిత్రం భారతీయ సినీ చరిత్రలో సంగీత కారుల జీవితాలను ఆధారంగా తీసుకుని నిర్మించిన తొలి చిత్రం.సినిమారంగంలో గొప్ప స్థాయికి ఎదిగిన నాగయ్య, జీవితాంతం కళా రంగానికి అంకిత మయ్యారు. అయితే, జీవితాంతం సినిమా రంగానికే అంకితమై ఉన్నా, చివరి దశలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. అనారోగ్యంతో బాధ పడుతూ 1973 డిసెంబర్ 30న, చెన్నైలో మరణించారు. తెలుగు సినిమాకు భక్తి రస ప్రధాన పాత్రలలో మూడో కన్నుగా నిలిచారు. తెలుగు సినిమాను జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ప్రముఖ నటుల్లో ఒకరు. సినిమా ద్వారా సంగీతాన్ని ప్రజలకు చేరువ చేశారు. నేటికీ ఆయన నటన, గానం మనసులో నిలిచేలా ఉంటుంది.

చిత్తూరు నాగయ్య తెలుగులో తొలి మహా నటుల్లో ఒకరు. భక్తి ప్రధానమైన పాత్రలతో ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఆయన, సినీ రంగంలో తనదైన సుస్థిరమైన స్థానం సంపాదించారు. నటన, సంగీతం, దర్శకత్వం, నిర్మాణం %-% ఇలా అనేక రంగాల్లో తనదైన ముద్ర వేసిన ఆయన తెలుగు సినిమా చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతారు.

# నిబంధన 377 కింద కిడ్నీ మందులపై సుంఖాలు తగ్గించాలి

పార్లమెంట్ లో ప్రస్తావించిన ఎంపీ ఈటల రాజేందర్



న్యూ ఢిల్లీ మార్చి 27 : ప్రాణాలను రక్షించే.. కిడ్నీ ఫెయిల్యూర్ థెరపీలు మరియు మందులపై కస్టమ్స్ డ్యూటీ మరియు ప్రభుత్వ పన్నుల మినహాయింపు ఇవ్వాలని ఎంపీ ఈటల రాజేందర్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇట్టి అంశాన్ని పార్లమెంట్ లో ప్రస్తావించారు. కిడ్నీ ఫెయిల్యూర్ అనేది ప్రాణాంతకమైన పరిస్థితి. దీనికి దీర్ఘకాలిక చికిత్స, డయాలసిస్ మరియు కిడ్నీ మార్పిడి అవసరం. డయాలసిస్ యంత్రాలు, కిడ్నీ మార్పిడి ఔషధాల అధిక ధరల కారణంగా భారతదేశంలోని చాలా మంది రోగులు అవసరమైన చికిత్సలను పొందలేకపోతున్నారు . ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు . ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం మరియు ప్రధాన మంత్రి జాతీయ డయాలసిస్ ప్రోగ్రామ్ (%ూవీచీణూ%) ద్వారా కిడ్నీ రోగులకు జీవితకాల డయాలసిస్స్ మరియు కిడ్నీ మార్పిడి సేవలను కేంద్ర ప్రభుత్వం అందజేస్తోందని తెలుసుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. వివిధ రాష్ట్ర కార్యక్రమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు డయాలసిస్ మరియు మార్పిడితో కిడ్నీ రోగులకు కూడా సహాయం చేస్తున్నాయి కానీ ఈ స్కీములకు అర్హత లేని రోగులు డబ్బులు జేబులోంచి చెల్లిస్తున్నారాణి సభ ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం దృస్టీ తీసుక వెళ్లారు. దీని వలన కుటుంబాలు భరించలేని ఖర్చులను ఎదుర్కొంటున్నాయి. ప్రభుత్వ పన్నులు, కస్టమ్స్ సుంకాల అదనపు భారం రోగులు, వారి కుటుంబాలపై ఆర్థిక కష్టాలను మరింత పెంచుతుంది. దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్న రోగులను ఆదుకోవడానికి ఈ విషయంలో సత్వర చర్యలు తీసుకోవాలని మీ ద్వారా నేను కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ఉగాది పంచాంగ శ్రవణం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు మార్చి27(వుదయం ప్రతినిధి): ఉగాది పర్వదినం పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ హనుమాన్ దేవాలయంలో నిర్వహించే పంచాంగ శ్రవణం ఆహ్వాన పత్రికను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ప్రతి ఏటా ఉగాది పండగ పురస్కరించుకొని చైతన్య నగర్ హనుమాన్ దేవాలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించడం ఆనవాయితిగా వస్తుందని తెలిపారు. డివిజన్ పరిధిలోని ప్రజలందరూ పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు రామచంద్రా రెడ్డి, చంద్ర శేఖర్, శ్రీ రాములు, శీనయ్య, మల్లేష్ యాదవ్, శంకర్, అశోక్, వెంకటేష్, రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి నృసింహుని సేవలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్



ధర్మపురి మార్చి 27(వుదయం విలేకరి): ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు బిసి కమీషన్ చైర్మన్ నిరంజన్ రాగా వీరికి దేవస్థానం పక్షాన పూర్ణకుంభంతో మేళతాళాలతో స్వాగతం పలికారు.అనంతరం ప్రధాన అనుబంధ ఆలయాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ స్వామివారి శేష వస్త్రం ప్రసాదం చిత్రపటం ఇచ్చి సన్మానించగా అర్చకులు ఆశీర్వచనాలు అంద జేశారు.ఈకార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, నాయకులు సంగనభట్ల దినేష్ స్థానిక తహశీల్దార్ కృష్ణ చైతన్య ,ఎస్సై ఉదయ్ కుమార్, వేదపండితులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యాపకుల పిఆర్సి బకాయిలు చెల్లించండి

న్యూ దిల్లి మార్చి 27 : వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యాపకుల పిఆర్సి బకాయిలు చెల్లించాలని ఎంపీలు ఈటల రాజేందర్, గూడెం నగేష్, విశ్వేశ్వర రెడ్డిలు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు నిర్మలా సీతారామన్ ను కలిసిన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యాపకుల PRC బకాయిల సమస్యలపై వినతిపత్రం అందించారు.



# చిట్యాల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

### ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్యను పెంచాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ మార్చి 27(వుదయం ప్రతినిధి): ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా చిట్యాల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్ సిబ్బంది రిజిస్టర్ ,ఓపి, ఇన్ పేషెంట్లు, మందులు, ఇతర రిజిస్టర్లు అన్నింటిని తనిఖీ చేశారు. ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. డెలివరీలు చేస్తున్నారా......? ప్రతిరోజు ఎంత మంది ఆసుపత్రికి వస్తున్నారు.....? ఎన్ని గర్భిణీ స్త్రీ కేసులు ఉన్నాయని.....? ప్రశ్నించారు. ఏమైనా







సమస్యలున్నాయా..... ? అని ప్రశ్నించగా విద్యుత్ సమస్య ఉందని జిల్లా కలెక్టర్ కు తెలియజేయగా, తక్షణమే ఆ సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రి ద్వారా నిర్వహించే ప్రసవాల సంఖ్యను పెంచాలని, ఆబార్షన్లను నియంత్రించాలని, అలాంటి వాటిని ప్రోత్సహించొద్దన్నారు. కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయించుకునే విధంగా అర్హులైన జంటలను ప్రోత్సహించాలని వారికి అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట డిప్యూటీ తహసిల్దార్ విజయ ,తదితరులు ఉన్నారు.

# బీసీ కులాల స్థితిగతులు తెలుసుకునేందుకు పర్యటన

### 42 శాతం రిజర్వేషన్ లో అట్టడుగు వర్గాలకు ప్రాధాన్యత బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్





ధర్మపురి మార్చి 27(వుదయం విలేకరి):బీసీ కులాల స్థితిగతులు తెలుసుకునేందుకు పర్యటిస్తు న్నామని,42 శాతం రిజర్వేషన్ లో అట్టడుగు వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తామని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలో ముందుగా శ్రీలక్ష్మి నరసింహా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ ఇతర జాతీయుల స్థితిగతులను తెలుసుకునేందుకు తాము ఇక్కడికి వచ్చామని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తెలిపారు.అసెంబ్లీ లో బీసీల 42 శాతం రిజర్వేషన్ పెంపు బిల్లు ఆమోదించిందని వెల్లడించారు. వీరభద్రియా, దొమ్మరి కులస్తులకు కలిసి మాట్లాడానని తమ బాధల పై విజ్ఞప్తులు అందజేశారని తెలిపారు.వారి ప్రతిపాద నలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వం హాస్టల్ లో ఖాళీలు ఉన్నాయని ,విద్యార్థులు ఎలాంటి ఎంట్రన్స్ పరీక్ష లేకుండా చేరడానికి, ఉండడానికి సౌకర్యాలను, భోజనవసతి కల్పిస్తామని,విద్యార్థులు సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లో అట్టడుగు వర్గాల వారికి ప్రాధాన్యత లభించే విధంగా బిసి కమిషన్ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్,రంగు. బాలలక్ష్మి, బిసి సంక్షేమ జిల్లా అధికారి కల్పన, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ఈ జ్యూస్ తాగారంటే..!

మండుటెండలతో జనాలు అల్లడిపోతున్నారు. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే సహజసిద్ధంగా శరీరాన్ని చల్లగా ఉంచడంలో కీరదోసకు మించిన ఆప్షన్ మరొకటి లేదు. కీర ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఉండే పోషకాలు శరీరానికి చాలా మేలు చేస్తాయి. కీరదోస ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఉండే పోషకాలు శరీరానికి చాలా మేలు చేస్తాయి. పొటాషియం, మెగ్నీషియం సమృద్ధిగా ఉండటం వలన, అధిక రక్తపోటుతో బాధపడేవారికి ఇది మంచి ఎంపిక. కీరదోస జ్యూస్ మంచి డీటాక్స్ డ్రింక్‌గా కూడా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ప్రతి ఉదయం ఈ కూరగాయల జ్యూస్ తాగడం వల్ల శరీరం నుంచి అవాంఛిత వ్యర్థాలను బయటకు పంపి శుభ్రపరచడంలో సహాయపడుతుంది. ఇది అనేక వ్యాధుల నుంచి మనల్ని రక్షిస్తుంది. ప్రతిరోజూ కీరదోస జ్యూస్ తాగడం వల్ల శరీరంలోని అదనపు కొవ్వును కరిగించడానికి సహాయపడుతుంది. బరువు కూడా త్వరగా తగ్గుతుంది. బెల్లీ ఫ్యాట్ కూడా కరిగిపోతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఊబకాయం ఉన్నవారికి కీరదోస జ్యూస్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కాబట్టి, దీన్ని ప్రతిరోజూ తినడం కూడా చాలా మంచిది. వేసవి రోజుల్లో కీరదోస జ్యూస్ తాగడం వల్ల వేడి అనుభూతిని తగ్గి, శరీరం చల్లబడుతుంది. ఇది వడదెబ్బ నుంచి రక్షిస్తుందని నిపుణులు అంటున్నారు. అలాగే దీనిలోని పొటాషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది. ఇది మన శరీరంలోని చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుతుంది. అంతేకాకుండా ఇది గుండెను కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది.